మాక్లూర్‌లో పూజలు చేస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

జక్రాన్‌పల్లి మండలం పడకల్ శివాలయంలో పూజల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ముప్కాల్‌లో పడిలేచిన మర్రిచెట్టు వద్ద బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పూజలు..

మాక్లూర్ మండలం వెంకటాపూర్‌లో అన్నదానం చేస్తున్న జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

డిచ్‌పల్లిలోని కాశీవిశ్వనాథ ఆలయంలో శివపార్వతుల కల్యాణం

కమ్మర్‌పల్లి కషీర్ హనుమాన్ ఆలయం వద్ద కాలనీ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం..

ప్రత్యేకపూజలు.. అన్నదానాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, మార్చి 9 : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు ఉపవాసదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాల్లో శుక్రవారం రాత్రి లింగోద్భవ పూజలు, జాగరణ చేసేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు భజనల్లో పాల్గొని జాగారం చేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాల్లో శనివారం ఉదయం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు ఆలయాల్లో పూజలు చేసిన అనంతరం ఉపవాసదీక్ష విరమించారు.

బోధన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ పద్మావతీ శరత్‌రెడ్డి దంపతులతో కలిసి రథయాత్రను ప్రారంభిస్తున్న మహాశివరాత్రి ఉత్సవ కమిటీ చైర్మన్ కర్నె హన్మంత్‌రావు

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో అన్నదానం ..

మల్లారంలోని లింగేశ్వరగుటపై భక్తులకు విభూతి పెడుతున్న పిట్ల కృష్ణ మహరాజ్

నగరంలోని ముదిరాజ్ వీధి కామేశ్వరాలయం వద్ద అన్నదానం చేస్తున్న బీసీ, ఎస్సీ జిల్లా నగర కమిటీ ప్రతినిధులు

వినాయక్‌నగర్‌లోని అమరేశ్వరాలయంలో అన్నదానం చేస్తున్న నరాల సుధాకర్ దంపతులు

నిరికొండలోని లొంక రామలింగేశ్వరాలయంలో ఆలయ ఆవరణలో భక్తుల సందడి

రెంజల్ మండలం కందకుర్తి త్రివేణి సంగమక్షేత్రం వద్ద పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

కోటగిరి మండలంలోని మక్తా శివాలయంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఆర్మూర్‌లో అన్నదానం..

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు

చిక్కడ్‌పల్లిలో కుస్తీపోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

రుద్రూర్/బోధన్ రూరల్/ఎడపల్లి/ నవీపేట, మార్చి 9 : మహా శివరాత్రి సందర్భంగా పలు గ్రామాల్లో కుస్తీ పోటీలు నిర్వహించారు. రుద్రూర్ మండలంలోని చిక్కడ్‌పల్లిలో శనివారం కుస్తీపోటీలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ కిషన్‌రావు స్మారకార్థం ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా ఏటా ఈ పోటీలు నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాలతోపాటు మహారాష్ట్ర నుంచి మల్లయోధులు పోటీల్లో పాల్గొన్నారు.

సాలూర మండల కేంద్రంలో వీడీసీ ఆధ్వర్యంలో కుస్తీపోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతిని అందించారు. ఎడపల్లి మండలం ఠాణాకలాన్ గ్రామంలో శివాలయ ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన యోధులకు బహుమతులు అందజేశారు. నవీపేట మండలం జన్నేపల్లిలో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. నాందేడ్ జిల్లాకు చెందిన సాంబయ్య విజేతగా నిలిచాడు. సాంబయ్యకు రూ.1000 నగదు అందజేశారు.

ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించడంతో రీజియన్ ఉద్యోగులు శనివారం సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డిపో-1 వద్ద పటాకులు కాల్చి, స్వీట్లు పంచిపెట్టుకున్నారు.

– ఖిల్లీవాడి, మార్చి 9

పెద్దసంఖ్యలో హనుమాన్ మాలధారణ

సుభాష్‌నగర్, మార్చి 9 : ఆంజనేయ స్వామి చైత్రమాస 45 రోజుల హనుమాన్‌దీక్షలు ప్రారంభమయ్యాయి. సారంగపూర్ హనుమాన్ ఆలయంలో ప్రధాన అర్చకుడు శశికాంత్, అఖిల భారత శ్రీ హనుమాన్ దీక్షా సేవా సమితి – ఇందూరు విభాగ ప్రతినిధి నాగభూషణం ఆధ్వర్యంలో భక్తులు శనివారం పెద్ద సంఖ్యలో మాలధారణ చేపట్టారు. ఏప్రిల్ 23న చైత్ర పౌర్ణమి హనుమాన్ జయంతి వరకు దీక్షలు కొనగసాగుతాయని వారు తెలిపారు. యువత దీక్షలు చేపట్టి ధార్మికచింతనను పెంపొందించుకోవాలని కోరారు.

సారంగపూర్ హనుమాన్ ఆలయంలో మాలధారణ చేస్తున్న ప్రధాన పూజారి

నాటుసారా, గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

భీమ్‌గల్, మార్చి 9: భీమ్‌గల్ సర్కిల్ పరిధిలో నాటుసారా, గంజాయి పంట నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎక్సైజ్ సీఐ వేణు మాధవరావు తెలిపారు. స్థానిక ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని భీమ్‌గల్, ఇందల్వాయి, ధర్పల్లి, సిరికొండ మండలాల్లో 14 నెలల నుంచి ఇప్పటి వరకు నమోదైన కేసుల వివరాలను శనివారం ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. నాటుసారా కేసులు 135 నమోదు కాగా 277 మందిని అరెస్ట్ చేశామని 706 లీటర్ల బెల్లం పానకం, 495 కేజీల బెల్లాన్ని సీజ్ చేశామన్నారు. మూడు గంజాయి కేసులు, ఒక కల్తీ కల్లు కేసు, 31 అక్రమ మద్యం కేసులు, తొమ్మిది కల్లు శాంపిళ్లు, ఒక ఎన్‌డీపీఎల్ కేసు, ఈత చెట్లు నరికివేసిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో అరెస్ట్ అయిన వారి 11 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. పాత నేరస్తులను 282 మందిని బైండోవర్ చేసి వారికి రూ.18 వేలను జరిమానా వేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసుల వివరాలను ప్రకటించినట్లు తెలిపారు. నాటుసారా, గంజాయి సమాచారాన్ని ఎక్సైజ్ సీఐ 8712658976, టోల్ ఫ్రీ నంబర్ 18004252523కు తెలపాలని సూచించారు.

ఆలయానికి కిలో వెండి కిరీటం బహూకరణ

ముప్కాల్, మార్చి 9: నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన చక్రధర్ దంపతులు శనివారం ముప్కాల్ పడి లేచిన మర్రిచెట్టు దేవస్థానం శివ లింగేశ్వర స్వామి ఆలయానికి కిలో వెండి కిరీటాన్ని విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు కనుగుంట లింగం, సెక్రటరీ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, బ్రహ్మదండి లింగం, శ్రీనివాస్ గౌడ్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటాన్ని అందిస్తున్న చక్రధర్ దంపతులు

విద్యార్థులు కలిసి మెలిసి ఉండాలి

డిచ్‌పల్లి, మార్చి 9 : హాస్టల్ విద్యార్థులు జూనియర్, సీనియర్ అని తేడా లేకుండా కలిసి మెలిసి ఉండాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ కోరారు. బోధన్ బీసీ హాస్టల్ ఘటన నేపథ్యంలో డిచ్‌పల్లి మండల కేంద్రంలోని హాస్టల్‌లో విద్యార్థులతో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. హాస్టల్ విద్యార్థుల గొడవలకు దూరంగా ఉంటూ, బాగా చదువుకోవాలని అన్నారు. ఏమైనా సమస్యలుంటే సంబంధిత హాస్టల్ వార్డెన్‌కు చెప్పాలని సూచించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మాక్లూర్, మార్చి9: మండల కేంద్రానికి చెందిన మోబీన్ తన ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శుక్రవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై సుధీర్‌రావు శనివారం తెలిపారు. సివిల్‌సప్లయ్ అధికారుల సమాచారం మేరకు ఈ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారులకు అప్పగించామని, నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు.

నేటి నుంచి వీరభద్రుడి ఉత్సవాలు

రెంజల్, ఫిబ్రవరి9: మండలంలోని వీరన్నగుట్టపై వెలిసిన వీరభద్ర స్వామి ఉత్సవాలు ఆదివారం ప్రారంభంకానున్నాయి. మహాశివరాత్రి మూడోరోజు నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం సాయంత్రం వీరభద్ర స్వామి ఆలయ అర్చకుడు జంగం నాగ్‌నాథ్ ఆప్పా ఇంటి నుంచి ఉత్సవ మూర్తులను వీరన్నగుట్టకు భక్తులు తీసుకువస్తారు. అదే రోజు రాత్రి అగ్నిగుండం నుంచి భక్తులు నడుస్తారు. సోమవారం సాయంత్రం రథోత్సవం, జాతర నిర్వహిస్తారు. ఉత్సవాలు మంగళవారం ముగుస్తాయి.

నాలుగు వందల ఏండ్లక్రితం వెలసిన స్వామివారు

సుమారు నాలుగు వందల ఏండ్లక్రితం ఓ గుట్టపై రాతి బండరాయి పగిలి వీరభద్రుని విగ్రహం బయట పడింది. అలా వెలిసిన వీరభద్రస్వామి పరిసర గ్రామాలకే కాకుండా మహారాష్ట్ర భక్తుల కొంగు బంగారమయ్యాడు. కాల క్రమేణా ఈగుట్టను ఆనుకొని నివాసాలు వెలిశాయి. క్రమంగా ఇండ్ల సంఖ్య పెరగటంతో స్థానికులు ఈప్రాంతాన్ని వీరన్నగుట్ట అని పిలుచుకుంటున్నారు.

బాలుడి అదృశ్యంపై ఫిర్యాదు

■ ఇంట్లోనే లభ్యం

వినాయక్‌నగర్, మార్చి 9: నగరంలోని మాలపల్లికి ఆరేండ్ల సయ్యద్ సల్మాన్ అనే బాలుడు శనివారం అదృశ్యమైనట్లు కుటుంబీకులు శనివారం మధ్యాహ్నం ఫిర్యాదుచేసినట్లు రూరల్ ఎస్సై మహేశ్ తెలిపారు. చంద్రశేఖర్ కాలనీలోని తన తాతయ్య ఇంటికి వచ్చిన బాలుడు అదృశ్యమయ్యాడు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో వారు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రివేళ తన తాతయ్య ఇంట్లోనే సెల్ఫ్‌పై నుంచి నిద్రలేచి ఏడవడంతో కుటుంబీకులు గుర్తించి, ఊపిరి పీల్చుకున్నారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి

డిచ్‌పల్లి, మార్చి 9 : కేరళలోని వెటర్నరీ అండ్ యానిమల్ హస్బండరీ యూనివర్సిటీలో రెండో సంవత్సరం చదువుతున్న జేఎస్ సిద్ధార్థ్ మృతికి ఎస్ఎఫ్ఐ నాయకులే కారణమని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూ ఏబీవీపీ అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. టీయూ ప్రాంగణంలో ఎస్ఎఫ్ఐ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థి మృతికి కారణమైన ప్రధాన నిందితులను అరెస్టు చేసినప్పటికీ, అక్కడి ప్రభుత్వం మెతకవైఖరి అవలంబిస్తున్నదని ఆరోపించారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్ ప్రారంభం

డిచ్‌పల్లి, మార్చి 9 : టీయూలోని సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సెమినార్ హాలులో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్సిటీల కన్వెన్షన్‌ను శనివారం ప్రారంభించారు. ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. కేంద్రం నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకువచ్చి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నదన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసేలా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పుస్తకాల్లో చరిత్రకారుల పాఠ్యాంశాల మార్పు హేయమైన చర్యగా అభివర్ణించారు. విద్యావ్యవస్థను పటిష్టం చేయాలని కోరారు. రెండు రోజుల పాటు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి ఆవిష్కరించారు. ఇటీవల మరణించిన ప్రముఖులకు సంతాపం ప్రకటించారు.

చర్చిలో మహిళా దినోత్సవం

కేక్ కట్ చేస్తున్న మహిళలు

డిచ్‌పల్లి, మార్చి 9 : నడ్పల్లి సీఎస్ఐ చర్చిలో శుక్రవారం రాత్రి మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు దేవకరుణ, చర్చి ఫాదర్ సతీమణి అమృతవాణి కేక్ కట్ చేసి మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

వినాయక్‌నగర్, మార్చి 9 : నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మగుట్ట వద్ద రైలుపట్టాలపై యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సాయిరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం మృతదేహాన్ని చూసిన స్థానికులు తమకు సమాచారం అందించినట్లు చెప్పారు. మృతుడికి సంబంధించిన ఆధారాలు లభించలేదని, సుమారు 30 సంవత్సరాల వయస్సు ఉంటుందని, చేతిపై (అమ్మ) అని పచ్చబొట్టు ఉందని తెలిపారు. ఒంటిపై వైట్ కలర్ జీన్స్ ప్యాంట్, బ్లూ, బ్లాక్ షర్టు ధరించి ఉన్నట్లు చెప్పారు. సంబంధీకులు 87126 58591 నంబర్‌కు లేదా రైల్వే పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

గాయపడిన తాపీ మేస్త్రీ మృతి

నవీపేట, మార్చి 9: జన్నేపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తాపీ మేస్త్రీ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కర్నూల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని నల్లకాలువ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రీ కంచర్ల రమేశ్(37) రంగస్వామి వద్ద పనిచేయడానికి నెల రోజుల క్రితం జన్నేపల్లికి వచ్చాడు. రమేశ్ కుమారుడు ఆంజనేయ స్వామి మాల వేస్తున్నాడని స్వగ్రామానికి వెళ్లాడు. తిరిగి ఈ నెల 7న జన్నేపల్లికి వచ్చిన ఆయన కాలినడకన రోడ్డుపై నుంచి వెళ్తుండగా మోటర్ సైకిల్ ఢీ కొట్టింది. క్షతగాత్రుడిని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతి చెందాడు. రంగస్వామి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం మృతుడి స్వగ్రామానికి పంపించినట్లు తెలిపారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

బీసీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

ఖిల్లీవాడి, మార్చి 9 : బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు కరిపె రవీందర్ అధ్యక్షతన నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించారు. జిల్లా నుంచి రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం కార్యవర్గంలో నలుగురిని నియమించడానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నియామకమైన వారికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్ నియామక పత్రాలను అందజేశారు. ఉపాధ్యక్షుడిగా నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా రవిచందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అతీఖ్ అహ్మద్, ఆర్టీసీ శ్రీనివాస్, సెక్రటరీ బసవరాజు తదితరులకు నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం బీసీ ఉద్యోగుల సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభాకర్, దేవేందర్, కొయ్యాడ శంకర్, విజయ్, మాడవేటి వినోద్‌కుమార్, పద్మలత, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- **రాయల సుభాష్ చంద్రబోస్ ఆశయాలు సాధించాలి -** కమ్మర్‌పల్లి/ శక్కర్‌నగర్, మార్చి 9: రాయల సుభాష్ చంద్రబోస్ ఆశమాల సాధనకు కృషి చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ జిల్లా నాయకుడు సారా సురేశ్ అన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) వర్ధంతి సభను శనివారం కమ్మర్‌పల్లిలో పార్టీ మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. బోధన్ పట్టణం తట్టికోట్‌లో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ సంఘం బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బండారు మల్లేశ్ మట్లాడారు.
- **నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా-** ఆర్మూర్‌టౌన్, మార్చి9: ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. ఆలూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు రూ.25 లక్షలు మంజూరు చేయించిన వినయ్ రెడ్డిని ఆ మండల నాయకులు శనివారం పెర్కిట్‌లో సన్మానించారు.
- **ప్రతిభావంతులకు కరాటే బెల్టులు ప్రదానం -** బోధన్ రూరల్, మార్చి8: బోధన్‌లోని ఒకినోవా స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో సాలూరా, బోధన్, మహారాష్ట్రలోని బిలోలి మండలాలకు చెందిన కరాటే ప్రతిభావంతులకు శనివారం బిలోలి మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో కరాటే ప్రతిభావంతులకు ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్రౌన్ బెల్టులను ప్రదానం చేశారు. కరస్పాండెంట్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- **ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శ్రమదానం-** మాక్లూర్, మార్చి 9: మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు 5వ రోజు శనివారం గ్రామంలో శ్రమదానం చేశారు. లెక్చరర్ వాసవీలత, ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.సరిత, డి.సుమలత, శ్వేత పాల్గొన్నారు.
- **సీసీ రోడ్డు పనులు ప్రారంభం-** ఇందల్వాయి/ఏర్గట్ల, మార్చి 9: ఇందల్వాయి మండలంలోని జీకే తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో మహిపాల్, గౌరారం ఎంపీటీసీ మలావత్ జమునా పరశురాం, వీడీసీ చైర్మన్ పూల్‌సింగ్ పాల్గొన్నారు. ఏర్గట్ల మండలంలో బట్టాపూర్‌లో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు.
- **నేడు నగరశాఖల సంగమం -** సుభాష్‌నగర్/ ఖిల్లీవాడి, మార్చి 9: నగరంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో ఆర్ఎస్ఎస్ ఇందూరులోని శాఖల సంగమ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు నిర్వహించనున్నట్లు నగర సంఘ్‌చాలక్ తిరుక్కోవెలూర్ శ్రీనివాస్, నగర ప్రతినిధి శ్రీనివాస్ శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. 65 శాఖల కాషాయ ధ్వజాలను ఎగురవేయనున్నట్లు పేర్కొన్నారు.
- **కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ వైస్‌చైర్మన్-** ఇందల్వాయి, మార్చి 9 : ఇందల్వాయి పీఏసీఎస్ వైస్‌చైర్మన్ మారుతి.. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కురి నవీన్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బదావత్ సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా.. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
- **ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య-** నవీపేట,మార్చి 9: నిజాంపూర్ గ్రామానికి చెందిన పిట్టె మహిపాల్(25) శుక్రవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామంలో నిర్వహిస్తున్న బెల్టుషాపులో శుక్రవారం ఉదయం నుంచి మద్యం సేవించాడు. మద్యంమైకంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై తమకు సమాచారం అందలేదని ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు. బెల్టుషాపు నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★అక్సా అక్షర పవన్ ఎంటర్‌ప్రైజెస్‌లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. Age 18-45 Years, సాలరీ మార్కెటింగ్ స్కిల్స్ బట్టి 10K- 40K వరకు ఉంటుంది. Only 6 hours time © 9121825513
NTZ-324729

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.Bనగర్, Hyd. 7893011777.
NT-311861

WANTED

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే. ఫోటో అదనపు రుసుము 50/- మాత్రమే. "పేరు మార్పిడి" ప్రకటన 4 లైనుకు 250/- ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే. GST వర్తించును. సెల్: 91827 77890

CHANGE OF NAME

★I, CHINNAPOORAM MALAIAH, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM MALLAIAH, S/o. Chinnapuram Narsaiah.
NT-319478

CHANGE OF NAME

★I, CHINNAPOORAM GANGAWA, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM GANGAVVA, W/o. Chinnapuram Mallaiah.
NT-319478

CHANGE OF NAME

★I, CHINNAPOORAM ROOPA, R/o. H.No. 7-81, Narsingpalli, Mugpal, Nizamabad-503 230, TS. Changed My Name to CHINNAPURAM ROOPA, W/o. Chinnapuram Nadipi Sailu.
NT-319478

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.